షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 320 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 6 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 320 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 6 October 2024 PAGES : 8 PRICE : 5/-



## పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

- రూ.20,000 కోట్ల మొత్తాన్ని విడుదల చేసిన ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ
- మధ్యవర్తల ప్రమేయం లేకుండా దేశవ్యాప్తంగా 9.4 కోట్ల మంది రైతులకు నేరుగా వారి అకౌంట్లలోనే ఈ మొత్తం జమ
- ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది

# వీఐపీ సంస్కృతి తగ్గాలి

- తిరుమలకు వీఐపీలు వచ్చినప్పుడు హడావుడి ఉండకూడదు
- కొండపై గోవింద నామస్మరణం తప్ప మరేమీ వినిపించకూడదని వ్యాఖ్య
- తిరుమల పవిత్రత, నమ్మకాన్ని కాపాడేలా పని చేయాలని సూచన
- భవిష్యత్ నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళికలు అవసరం
- అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతానికి పైగా పెంచాలి
- తిరుమలలో రూ.13.40 కోట్లతో వకుళమాత వంటశాల...



**తిరుమల**

తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీవారి దర్శనానికి వీఐపీలు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదని చెప్పారు. ప్రసాదాల్లో నాణ్యత నిరంతరం కొనసాగాలని అన్నారు. తిరుమలలో ప్రశాంతతకు భంగం కలగకూడదని... కొండపై గోవింద నామస్మరణం తప్ప మరేమీ వినిపించకూడదని చెప్పారు. శ్రీవారిని దర్శించుకున్న భక్తులు సంతృప్తిగా తిరిగి వెళ్లాలని అన్నారు. తిరుమల పవిత్రతను, నమ్మకాన్ని కాపాడేలా టీటీడీ అధికారులు, సిబ్బంది పని చేయాలని చెప్పారు. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని అన్నారు. భవిష్యత్ నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళికలు అవసరమని చెప్పారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతానికి పైగా పెంచాలని అన్నారు. అడవుల విస్తరణకు, సంరక్షణకు ప్రణాళికతో పని చేయాలని చెప్పారు. తిరుమలలోని పద్మావతి అతిథిగృహంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు. తిరుమలలో రూ.13.40 కోట్లతో - మిగతా3లో



# సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా రాజకీయం చేస్తున్నారు

- తిరుమల లడ్డూ వ్యవహారంపై జగన్ ట్వీట్
- లడ్డూ ప్రసాదంపై టీడీపీ రాజకీయాన్ని కొనసాగిస్తోందని మండిపాటు
- ప్రెస్‌మీట్‌లో కూడా చంద్రబాబుపై జగన్ విమర్శలు

**అమరావతి**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ మరోసారి విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసిన తర్వాత కూడా... తిరుమల లడ్డూ ప్రసాదంపై టీడీపీ రాజకీయాన్ని కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఈరోజు ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ను ఆయన బీజేపీతో పాటు వివిధ - మిగతా3లో



## చేసిందంతా చేసి ఇప్పుడు తలవంచుకుంటే ఏం లాభం?


- మోదీపై రాహుల్ విసుర్లు
- శివాజీ సందేశం దేశప్రజలందరికీ వర్తిస్తుంది
- ఛత్రపతి శివాజీ మహరాజు, షాహు మహారాజ్ వంటి వీర యోధులు లేకుంటే అసలు రాజ్యాంగమే ఉండేది కాదు
- అలాంటి రాజ్యాంగాన్ని, కీలక సంస్థలను బీజేపీ ప్రభుత్వం నీరు గారుస్తోంది
- ఆయా సంస్థలను నాశనం చేస్తూ ఇప్పుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమస్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజం ఉండదు



# బంగాళాఖాతంలో అల్పపీడనం

- తెలుగు రాష్ట్రాల్లో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు
- అల్పపీడనం ప్రభావం ఏపీ, తెలంగాణపై తీవ్రంగా ఉండనుందని ఐఎండీ హెచ్చరిక
- రాయలసీమలోని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు భారీ వర్షాలుంటాయన్న వాతావరణ శాఖ

# రివర్స్ టెండరింగ్ విధానం రద్దు



- సీఎం చంద్రబాబు తిరుమల పర్యటన ముగిసిన వెంటనే టీటీడీ కీలక ఉత్తర్వులు
- ఈ మేరకు ఈఓ శ్యామలరావు తాజాగా ఉత్తర్వులు
- గత ఐదేళ్లుగా అమలవుతున్న రివర్స్ టెండరింగ్ విధానం



# డీఎంకేకు చెక్ పెట్టేందుకేనా?

- ఎంజీఆర్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర ట్వీట్...
- ఏఐఏడీఎంకే పార్టీ ఏర్పాటై ఈ నెల 17తో 53ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పవన్ ట్వీట్
- ఎంజీఆర్ అభిమానులకు జనసేనాని శుభాకాంక్షలు
- చిన్నప్పుడు చెన్నైలోనే 'పురచ్చి తలైవర్'పై అభిమానం ఏర్పడిందని వ్యాఖ్య
- రాజుల వెలుగొందారంటూ ఎంజీఆర్‌పై ప్రశంస

**అమరావతి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమిళనాడు మాజీ సీఎం, దిగ్గజ నటుడు ఎంజీఆర్‌పై తాజాగా ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా అన్నాడీఎంకే (ఏఐఏడీఎంకే) పార్టీ ఏర్పాటై ఈ నెల 17తో 53 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఆ పార్టీ వ్యవస్థాపకుడు ఎంజీఆర్ అభిమానులకు జనసేనాని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎంజీఆర్‌పై ప్రశంసలు కురిపించారు. "చిన్నప్పుడు చెన్నైలో ఉన్న సమయంలోనే 'పురచ్చి తలైవర్', శ్రీ ఎంజీఆర్ గారి పట్ల ప్రేమ, అభిమానం నాలో అంతర్భాగంగా ఉన్నాయి. ఆ ప్రేమాభిమానాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా అలాగే ఉన్నాయి. రాబోయే అన్నాడీఎంకే 53వ ఆవిర్భావ దినోత్సవం (అక్టోబర్ 17న) సందర్భంగా 'పురచ్చి తలైవర్' ఆరాధకులు, అభిమానులందరికీ నా శుభాకాంక్షలు. మైలాపూర్‌లో చదువుతున్నప్పుడు మా తమిళ భాషా ఉపాధ్యాయుడి ద్వారా పురచ్చి తలైవర్ గురించి నేను మొదటిసారిగా తెలుసుకున్నాను. పరోపకారం, దయాగుణం, నిష్కపటత్వం, తన ప్రజల పట్ల శ్రద్ధ ఈ నాలుగు విషయాలను కలిగి ఉన్న రాజులా ఆయన వెలుగొందారు" అని పవన్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. - మిగతా3లో


# సిట్టు గిట్టు లేదనడం ఎంతవరకు సంస్కారం

- సిట్ అంటే జగన్‌కు ఎందుకంత భయం
- సుప్రీం ఆదేశాలను జగన్మోహన్ రెడ్డి స్వాగతిస్తారని భావించాం
- కానీ సిట్ లేదు గిట్ లేదని పలుచన చేయడం ఎంతవరకు సంస్కారం
- గతంలో దేశంలో 75 విమానాశ్రయాలు ఉండేవి
- నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక 156కు పెంచారు
- జగన్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి ఆగ్రహం



**తిరుపతి/అమరావతి**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు సీబీఐ పర్యవేక్షణలో సిట్ వేయడంపై జగన్ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి మండిపడ్డారు. శనివారం రేణిగుంట ఎయిర్‌పోర్టులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిట్ అంటే ఎందుకంత భయమని జగన్‌ను ప్రశ్నించారు. సుప్రీం ఆదేశాలను జగన్మోహన్ రెడ్డి స్వాగతిస్తారని భావించామని.. కానీ సిట్ లేదు గిట్ లేదని పలుచన చేయడం ఎంతవరకు సంస్కారమని నిలదీశారు. విచారణలో వాస్తవాలు నిగ్గు తేలుతాయని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. - మిగతా3లో



## కలుషిత నీరు తాగి 500 మందికి పైగా అస్వస్థత

- సెప్టెంబర్ 30న రెండు వార్డులకు సరఫరా అయిన నీటిలో వ్యాధికారిక 'సాల్మోనెల్లా బాసిలరీ' లక్షణాలు
- ప్రత్యేక వైద్య బృందాన్ని పంపడంతో 56 కేసుల్లో ఈ బ్యాక్టీరియా కనుగొనట్టు వెల్లడి
- తగిన మందులు ఇవ్వడంతో బాధితులు కోలుకున్నారు
- నీరు కలుషితం కావడానికి వాటర్ ట్యాంకు మెయింటెన్స్ సరిగా లేకపోడమే కారణమని స్థానికులు ఆరోపణ
- కర్ణాటకలోని ఉడిపి జిల్లా ఉప్పుండలో ఘటన

# వీఐపీ సంస్కృతి తగ్గాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్మించిన వకుళామాత వంటశాలను సీఎం చంద్రబాబు నేడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వకుళమాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. రోజుకు 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చని వెల్లడించారు. 8 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చని తెలిపారు. తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు చెప్పారు. "ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది... ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు, మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత క్రమబద్ధీకరణ చేస్తాం. క్యూ లైన్ల నిర్వహణను కూడా రిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తులు హర్షిస్తున్నారు" అని సీఎం అన్నారు.

భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు

టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం... రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. ఇక్కడ అటవీపరంగా జీవ వైవిధ్యానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.



తిరుమల ఎప్పుడూ భక్తులకు దివ్య క్షేత్రంగా ఉంటుంది. భక్తల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం.

లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వరస్వామిని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు... ఆ ఎకో సిస్టం కాపాడతాం.

**ఆ విషయంలో రాజీ పడేది లేదు**

శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదు. ముడిసరుకుల నుండి, ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు... దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది... అని చంద్రబాబు వివరించారు.

# జనసేన విస్తరణ దిశగా పవన్

**విజయవాడ :** రాజకీయాలు ఎంత విచిత్రంగా ఉంటాయంటే ఏదో సినిమాలో చెప్పినట్టు " లైట్ ఎక్కడో ఉంటుంది.. దాని స్విచ్చు ఇంకెక్కడో ఉంటుంది". నాయకుల స్పీచ్ గమనిస్తే యథాలాపంగా మాట్లాడిన మాటల వెనుక చాలా పెద్ద వ్యూహమే కనపడుతుంది. దానికి పవన్ కళ్యాణ్ వారాహి డిక్లరేషన్ ప్రసంగం బెస్ట్ ఎగ్జాంపుల్. ఎక్కడో ఆవు నెయ్యి కల్తీ దగ్గర మొదలైన రచ్చ పవన్ సనాతన ధర్మం కోసం తమిళంలో నిప్పులు చెరిగిన వరకు చేరుకుంది. సనాతన ధర్మ బోర్డ్ అనీ ధర్మ పరిరక్షణ అనీ పవన్ చాలా అంశాల మీదే మాట్లాడినా అసలు టార్గెట్ మాత్రం తమిళ రాజకీయ చిత్రమే అని అర్థమయిపోతుంది అంటున్నారు విశ్లేషకులు.పవన్ కల్యాణ్ ఎంత తెలివైనవాడు అంటే అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న వారు కూడా ఆయన వ్యూహం ఏంటి అనేది సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు. ఆయన ఆవేశమంతా ఏదో జగన్ మీదనో.. తిరుమలలోని ఆ కల్తి నెయ్యి వివాదం మీదనో అని భావించారు. కానీ ఆయన తన పార్టీని విస్తృతపరిచే దిశగా అడుగులు వేస్తున్న సంగతి స్పష్టమైపోయింది. ఫక్తు ద్రవిడ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే తమిళనాడులో ఆల్టర్నేటివ్ పొలిటికల్ థాట్‌ను బిల్డ్ చేసే పనిలో పవన్ ఉన్నట్టు తెలిసిపోతుంది. తమిళనాడులో ఎంట్రీ ఇవ్వడం కోసం జాతీయ పార్టీలు చాలా ప్రయత్నించాయి. కానీ ఎంజీఆర్,కరుణానిధి కాలం నుంచి కూడా అది వర్కౌట్ కాలేదు. వారిద్దరనే కాదు తర్వాత కాలంలో జయలలిత, కరుణానిధి మధ్య ఎంతటి పొలిటికల్ వైరం నడిచినా బయట వ్యక్తులని వారు ఎంటర్ కానివ్వలేదు. మధ్యలో శరత్ కుమార్, విజయ కాంతుల లాంటి వాళ్ళు పార్టీలు పెట్టినా స్థానిక అంశాల మీదనే ఫోకస్ చేశారు. అంతే కానీ యాంటీ ద్రవిడియన్ థాట్ ఏ మాత్రం తమిళనాట ఎంకరేజ్ చేయలేదు. పోనీ వాళ్లందరి హవా ముగిసిపోయిన తర్వాత అంటే కరుణానిధి, జయలలిత మరణంతో తమిళ రాజకీయాల్లో ఒక ఖాళీ ఏర్పడింది. దీన్ని అవకాశంగా తీసుకుందామనే జాతీయ పార్టీలకు స్టాలిన్ అడ్డుగా నిలబడ్డారు. శశికళ, అన్నామలైల ద్వారా తమిళనాట ప్రయోగం చేద్దామనుకున్న బీజేపీ బోల్తా పడింది. లేటెస్ట్‌గా తమిళ దళపతి విజయ్ సినిమాలకు బ్రేక్ ఇచ్చి రాజకీయాల్లోకి వచ్చారు. మరో రెండేళ్లలో జరిగే తమిళనాడు ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే, విజయ్ పార్టీ ఎఐ మధ్యే ఉండే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. విజయ్ కూడా తన సినిమాల ద్వారానో, అభిప్రాయాల ద్వారానో పూర్తిగా ద్రవిడ భావజాలాన్ని ప్రకటిస్తూ వచ్చారు. "మెర్సల్" సినిమాలో ఊబు పై తను పేల్చిన డైలాగ్స్ దేశవ్యాప్తంగా పెద్ద చర్చనే రేపాయి.




ఆ టైంలో ఢిల్లీ పెద్దల ఆగ్రహానికి గురైన ఘటనలు కథనాలుగా చూసాం. మరోవైపు స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్ తమిళనాడు ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రస్తుతం ఉన్నారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ ఆయన ఇచ్చిన స్టేట్మెంట్ ఏ రేంజ్‌లో ప్రకంపనలు సృష్టించాయో తెలిసిందే. సో భవిష్యత్తులో తమిళనాడులో పార్టీలు తమలో తాము ఎంతగా కొట్లాడుకున్నా మత ఆధారిత రాజకీయాలవైపు మొగ్గు చూపే ఛాన్స్ లేదు. దీనినే ఒక అవకాశంగా పవన్, ఆయన సన్నిహితులైన ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారని సమాచారం.అసలు తమిళనాడు అనేది పొలిటికల్‌గా జాతీయ పార్టీలకు చాలా అవసరం. యూపీఏ కావొచ్చు, ఎన్డీఏ కావొచ్చు వాళ్లు ప్రవేశపెట్టే చాలా నిర్ణయాలకు తమిళ ఎంపీల మద్దతు అవసరం. 39 మంది ఎంపీలు ఉన్న తమిళనాడు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఏకతాటిపైనే ఉంటూ వచ్చింది. పార్టీలు వేరైనా రాష్ట్ర ప్రయోజనాలు అంటే మాత్రం ఏకమైపోతారు అక్కడి రాజకీయ నేతలు. అందుకే జాతీయ పార్టీల వ్యూహాలు అక్కడ పనిచేయడం లేదు. పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు ఇలా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించినది ఏదైనా సరే కేంద్ర ముక్కుపిండి మరీ తమిళ పార్టీలు పట్టుకెళ్ళిపోతాయి. అందుకే ఎలాగైనా సరే తమిళ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి పట్టు బిగించాలనేది పవన్, ఆయన ఢిల్లీ స్నేహితుల అజెండాగా కనబడుతోంది.తన సనాతన ధర్మ పరిరక్షణ ప్రసంగాలతో సంచలనం సృష్టిస్తున్న పవన్ మొదట్లో తమిళ నటుడైన కార్తీ, అక్కడ బాగా పట్టున్న ప్రకాష్ రాజ్‌ను టార్గెట్ చేసినట్టు కనిపించినా.. నిన్న పేరు చెప్పకపోయినా ఉదయనిధి స్టాలిన్‌ను విమర్శించినా తమిళ రాజకీయాలను దృష్టిలో పెట్టుకునే అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అన్నామలై లాంటి వాళ్ళ ఆవేశ పూరిత రాజకీయాల ద్వారా తమిళ ప్రజల్లోని ఒక సెక్షన్‌లో ప్రభావం పెంచుకుంది బీజేపీ. ఇప్పుడు సినీ రంగంలో పవర్ స్టార్ స్థాయిలో ఉన్న తమ స్నేహితుడు పవన్‌ని ఉపయోగించుకుని తమిళనాట బాగా చొచ్చుకుపోయే వ్యూహం పన్నిందనేది పొలిటికల్ ఎనలిస్టుల అంచనా. దానికి తగ్గట్టుగానే పవన్ అడుగులు కదుపుతున్నారని అందుకే పనికట్టుకుని మరీ తమిళ ఇంటర్వ్యూలు, తమిళ స్పీచ్‌లు ఇస్తూ తమిళ ప్రజల అభిమానం పొందే పనిలో పడ్డారనే వాదన కూడా వినిపిస్తోంది. అసలే తమిళ నాట భాషాభిమానం, సినీ అభిమానం ఓ రేంజ్ లో సక్సెస్ అయిన ఫార్ములాలు. వాటికి తోడు సనాతన ధర్మ రక్షకుడిగా ఓ కొత్త వాదనతో తమిళ రాజకీయాల వైపు పవన్ అడుగులు వేస్తున్న దృశ్యం చాలా స్పష్టంగా కనబడుతుంది అన్న పొలిటికల్ అంచనాలు ఎంతమేర నిజమవుతాయో చూడాలి.

# భారీ స్కెచ్ తో ఢిల్లీకి చంద్రబాబు

**విజయవాడ :** కేంద్రంలో ఈసారి చంద్రబాబు పాత్ర పెరిగింది. గత ఐదేళ్లుగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో అధికారానికి దూరం కాగా..కేంద్రంలో కూడా పరపతి తగ్గింది. అటు బిజెపి అగ్రనేతలు పట్టించు కోలేదు. వారిని కాదని ఇతర జాతీయ పార్టీలతో సంబంధాలు ఏర్పరచుకోలేదు చంద్రబాబు. అయితే ఈ ఎన్నికల్లో అనూహ్యంగా చంద్రబాబు ఇమేజ్ పెరిగింది. రాష్ట్రంలో ఒంటరిగానే టిడిపి 134 అసెంబ్లీ స్థానాలను సాధించింది. కూటమిపరంగా 164 సీట్లతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగుదేశం పార్టీ సొంతంగా 16 ఎంపీ సీట్లలో గెలిచింది. కూటమిపరంగా 21 సీట్లతో సత్తా చాటింది. అయితే గత రెండుసార్లు కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ సొంతంగానే అధికారంలోకి రాగలిగింది. కానీ ఈసారి మెజారిటీకి అల్లంతా దూరంలో నిలిచిపోయింది బిజెపి బలం. సరిగ్గా అటువంటి సమయంలోనే నేనున్నాను అంటూ చంద్రబాబు ఎన్డీఏ ఊపిరిలూదారు.మూడోసారి ఎన్డీఏ సుస్థిరతకు చంద్రబాబు అవసరం అనివార్యంగా మారింది. దీంతో చంద్రబాబు ఇమేజ్ అమాంతం పెరిగింది. కేంద్ర ప్రభుత్వంలో టిడిపి చేరింది. టిడిపి కూటమి ప్రభుత్వంలో బిజెపి భాగస్వామ్యం అయ్యింది. అయితే చంద్రబాబు ఇక్కడే




ఒక ఎత్తుగడ వేశారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ కేంద్రం సాయాన్ని పొందేలా పక్కాగా ప్లాన్ చేశారు. అందులో భాగంగానేఅమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం దొరికింది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సైతం నిధుల కేటాయింపు జరిగింది. ఈ ఐదేళ్లపాటు ఇలానే సాఫీగా వెళ్లిపోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. వీలైనంత వరకు భారీగా కేంద్రం నుంచి నిధులు సమీకరణ చేయాలని భావిస్తున్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్న ప్రతిసారి రాష్ట్రానికి ఏదో ఒక ప్రయోజనందక్కుతూ వస్తోంది.ఈ తరుణంలో ఈ నెల ఏడున చంద్రబాబు ఢిల్లీ వెళ్ళనున్నారు. దీంతో కేంద్ర సాయం పై ఇప్పుడే చర్చ ప్రారంభం అయ్యింది.చంద్రబాబు రెండు రోజులు పాటు ఢిల్లీలో ఉండనున్నారు. ఈనెల 7న ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. 8వ తేదీ సాయంత్రం తిరిగి అమరావతికి వస్తారు. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా విశాఖ ఉక్కు పై కేంద్ర ఆర్థిక, ఉక్కు శాఖల మంత్రుల ఆధ్వర్యంలో జరిగే కీలక సమావేశంలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో భేటీ అవుతారని తెలుస్తోంది. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఏపీకి రావలసిన కీలక ప్రాజెక్టులతోపాటు అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణం పై వారితో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను చంద్రబాబు కలిసి చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విశాఖ రైల్వే జోన్ తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. కేంద్రం ఆమోద ముద్ర వేసిన విషయం విధితమే. విశాఖ రైల్వే జోన్ భూమి పూజ ముహూర్తం పై రైల్వే శాఖ మంత్రి తో చర్చించబోతున్నట్లు సమాచారం. రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులు, పోలవరం అంశం పైన చర్చించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి వరద సాయంతో పాటు ఇతర కేంద్ర ప్రాజెక్టులు, ఏపీకి సంబంధించిన ముఖ్య అంశాలపై కేంద్ర పెద్దలతో సీఎం చర్చిస్తారని అధికార వర్గాలు చెబుతున్నాయి.

## డీఎంకేకు చెక్ పెట్టేందుకేనా?

-మొదటిపేజీ తరువాయి

కాగా, ఈ ట్వీట్ పవన్‌ను వ్యతిరేకిస్తున్న తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి చెక్ పెట్టేలా, ఏఐఏడీఎంకేకి దగ్గరయ్యేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సనాతన ధర్మం విషయంలో డీఎంకే నేత, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను తిరుమలలో నిర్వహించిన వారాహి డిక్లరేషన్ సభలో పవన్ తిప్పికొట్టిన విషయం తెలిసిందే. దాంతో జనసేనాని లక్ష్యంగా డీఎంకే పార్టీ సోషల్ మీడియా వింగ్ పాత వీడియోలను పోస్ట్ చేస్తూ ట్రోల్ చేయడం మొదలెట్టింది. అంతటితో ఆగకుండా ఉదయనిధి అనుచరులు ఈ వివాదంలోకి చిరంజీవిని లాగారు. 'మీ సోదరుడిని ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమని చెప్పండి' అంటూ చిరును ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దానికి కౌంటర్‌గానే పవన్ కల్యాణ్ ఇప్పుడీ ట్వీట్ చేసి ఉంటారని తెలుస్తోంది. ఇప్పుడు డీఎంకే వారు జనసేనానిపై ఏ వ్యాఖ్యలు చేసినా... జనసేన శ్రేణులతో పాటు ఏఐఏడీఎంకే వారు కూడా పవన్‌కు మద్దతుగా నిలిచే అవకాశం ఉంది.

## రివర్స్ టెండరింగ్ విధానం రద్దు

గత ఐదేళ్లుగా అమలవుతున్న రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈఓ శ్యామలరావు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల పర్యటన ముగిసిన వెంటనే ఈ ఉత్తర్వులు వెలువడటం గమనార్హం. ఇక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీఎం చంద్రబాబు సతీసమేతంగా తిరుమలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులతో పద్మావతి అతిథి గృహంలో శనివారం ఉదయం ఆయన సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. తిరుమల పవిత్రతకు ఎట్టిపరిస్థితుల్లో భంగం వాటిల్లకూడదని అధికారులను ఆదేశించారు. తిరుమల పవిత్రతను కాపాడేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా టీటీడీ సేవలు ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు అలాగే కొండపై గోవింద నామస్మరణ తప్ప మరొకటి వినిపించవద్దని, ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగకూడదని తెలిపారు. తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని అన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారిని గౌరవించాలని చెప్పారు. ఆర్భాటం, అనవసర వ్యయం ఎక్కడా ఉండకూడదని సూచించారు. అదే సమయంలో లడ్డూ, అన్నప్రసాదాల నాణ్యతను మరింత మెరుగుపరచాలని అధికారులతో చెప్పారు. ఈ విషయంలో రాజీపడకూడదని ఆదేశించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..

బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడనం ప్రభావం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం (ఐఎండీ) అంచనా వేసింది. అల్పపీడనం ప్రభావం ఏపీ, తెలంగాణపై తీవ్రంగా ఉండనుందని ఐఎండీ హెచ్చరించింది. నైరుతి బంగ్లాదేశ్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావం కారణంగా ఉత్తర బంగాళాఖాతం, బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్‌కు చేరువగా బంగాళాఖాతంలో ఏర్పడిందని ఐఎండీ తెలిపింది. తెలుగు రాష్ట్రాలతో పాటు పశ్చిమ బెంగాల్‌పై కూడా దీని ప్రభావం కారణంగా నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఇక ఈ అల్పపీడనం ప్రభావంతో రానున్న నాలుగు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఈ ప్రాంతంలోని జిల్లాలకు ఐఎండీ అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. నేడు ఏపీలోని తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కర్నూలు, శ్రీ సత్యసాయి, నంద్యాల, అనంతపురం, ప్రకాశం, వైఎస్ఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.



ఇక తెలంగాణలోని హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఇవాళ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఆదివారం నాడు నాగర్ కర్నూల్, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, వికారాబాద్, జోగులాంబ గద్వాల్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట, మెదక్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది

## సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా రాజకీయం చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ పార్టీలు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ట్యాగ్ చేశారు. నిన్న నిర్వహించిన మీడియా సమావేశంలో కూడా సీఎం చంద్రబాబుపై జగన్ విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు మీకు మొట్టికాయలు వేస్తూ తీర్పును వెలువరించిందని... అయినా సిగ్గు లేకుండా తీర్పును వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. లడ్డూ కల్తీ వ్యవహారంలో సుప్రీంకోర్టు సీరియస్ అయిందని... అయినా అబద్ధం మీద అబద్ధం చెప్పుకుంటూ పోతున్నారని దుయ్యబట్టారు. మనిషి అన్నాక కొద్దిగానైనా దైవ భక్తి ఉండాలని అన్నారు.

## సిట్టు గిట్టు లేదనడం ఎంతవరకు సంస్కారం

-మొదటిపేజీ తరువాయి



కాగా... తిరుపతి నుంచి ఢిల్లీకి ఇండిగో విమానాన్ని ఈరోజు (శనివారం) కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. గతంలో దేశంలో 75 విమానాశ్రయాలు ఉండేవని.. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక 156కు పెంచారన్నారు. త్వరలో నెల్లూరు, ఒంగోలు, పుట్టపర్తిలలో స్థలాన్ని పరిశీలించి నూతన ఎయిర్ పోర్ట్‌లకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు పనిచేస్తానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

ఇంతకీ జగన్ ఏమన్నారంటే..

తిరుమల లడ్డూ వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై జగన్ నిన్న(శుక్రవారం) మీడియాతో మాట్లాడిన విషయం తెలిసిందే. "తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం అయిందనేది అబద్ధం. ఈ విషయం చెప్పడానికి సిట్టూ అవసరం లేదు.. బిట్టూ అవసరం లేదు" అంటూ వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబును సుప్రీంకోర్టు ఆక్షేపించింది. ఆయన వేసిన సిట్‌ను రద్దు చేసింది. లడ్డూ వ్యవహారంలో అసలేం జరగలేదని కంటికి క్లియర్‌గా కనిపిస్తోంది. అయినా, ఏదో జరిగిందని వీళ్లంద రూ ఏదో చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఏమీ జరగలేద ని మేం చెబుతున్నాం. దానికి ఆధారాలూ చూపిస్తున్నాం. అయినా, ఎవరైనా వచ్చి(సీబీఐ సిట్ ) కొత్తగా ఇంకా ఏమి చేస్తారు.రాజకీయ స్వార్థం కోసం వీళ్లు(సిట్ అధికారు లు) ఒక తప్పుడు రిపోర్టు తయారుచేసి, ప్రచారంలో పెడితే వెంకటేశ్వర స్వామికి కోపం వస్తుంది. స్వామికి కోపం వస్తే మామూలుగా ఉండదు. అయితే, ఆయన తన కోపాన్ని చంద్రబాబు, కూటమి నేతలు, ఆయనను సమర్థిస్తూ మాట్లాడేవారిపైనా, అబద్ధాలను రెక్కలు కట్టుకుని ప్రచారం చేస్తున్నవారిపైనా మాత్రమే చూపాలి" అని జగన్ పేర్కొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదు



**తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలి**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**(షణ్ముఖ వెలుగు, తిరుపతి, అక్టోబర్ 5)**

టీటీడీ అధికారులతో పద్మావతి అతిథి గృహంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షకు మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో, అదనపు ఈవో, వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ఇక్కడ ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని, ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదు...ఏ విషయంలోనూ రాజీ పడొద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా ముందస్తు ప్రణాళిక చాలా అవసరం అని పేర్కొన్నారు. అటవీ ప్రాంత విస్తీర్ణం 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.




# నెల్లూరులోనూ ఆపరేషన్ బుడమేరు

- నగరంలో కాలువల ఆక్రమణల తొలగింపునకు మాస్టర్‌ప్లాన్
- నెల్లూరు 16వ డివిజన్ చెక్కలతూము, సర్వేపల్లికాలువ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటన
- నగరంలోని ప్రధాన కాలువల స్థితిగతులపై సర్వే చేపట్టాలని ఆదేశం
- కాలువలను ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు నిర్మించి ఉంటే తొలగించేందుకు సన్నద్ధం
- నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించి ఆక్రమణలను తొలగిస్తాం
- భవిష్యత్ ప్రయోజనాలు, గత చేదు అనుభవాల దృష్ట్యా వ్యూహాత్మక చర్యలు
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 5)**

నెల్లూరు నగరాభివృద్ధి, సింహపురి ప్రజల భవిష్యత్ సౌకర్యార్థం విజయవాడలో చేపట్టిన ఆపరేషన్ బుడమేరును నెల్లూరులో యుద్ధప్రాతిపదికన మొదలుపెట్టేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 16వ డివిజన్ చెక్కలతూము, సర్వేపల్లికాలువ తదితర ప్రాంతాల్లో ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, గ్రీన్ కార్పొరేషన్ శాఖల అధికారులతో కలిసి మంత్రి పర్యటించారు. క్షేత్రస్థాయిలో స్వయంగా మంత్రి పారుదల కాలువలను పరిశీలించి, ఆయా పరిసర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. వారు అడిగి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన కాలువల స్థితిగతులపై సమగ్రంగా సర్వేచేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. కాలువలను ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు నిర్మించి ఉంటే తొలగించేందుకు సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. భవిష్యత్ ప్రయోజనాలు, గత చేదు అనుభవాల దృష్ట్యా వ్యూహాత్మక చర్యలు చేపట్టామన్నారు. నెల్లూరు మధ్యలో నుంచి వెళుతున్న సర్వేపల్లి కెనాల్, రామిరెడ్డి కెనాల్, ఊయ్యాలకాలువ, మల్లప్ప కాలువలు గతంలో ఎప్పుటి నుంచే ఉన్నాయన్నారు. 2015లో వచ్చిన వరద వల్ల అప్పట్లో సిటీ మునిగిపోయిందని తెలిపారు. భవిష్యత్‌లో అలా కాకుండా ఉండేందుకు ఓ మాస్టార్ ప్లాన్‌తో చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. బుడమేరు వరదల వల్ల 7 లక్షల మంది ఇబ్బందులు పడ్డారని,

4

# ప్రజల హక్కులకు భరోసా ఇచ్చేదే జర్నలిజం

## ఘనంగా డీజేఎఫ్ సదస్సు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)**

ప్రజల హక్కులకు భరోసా ఇచ్చేదే జర్నలిజం అని ప్రముఖ పాత్రికేయుడు ఖాన్ యాజ్దానీ అన్నారు. 77 ఏళ్ల ప్రజాస్వామ్య ఫలవంతంలో జర్నలిజం పాత్ర అనే అంశంపై ,ఒంగోలు డివిజన్ ఆధ్వర్యంలో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం. ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో సదస్సు నిర్వహించారు ఒంగోలు డివిజన్ అధ్యక్షుడు గద్దల శివాజీ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా ఒంగోలు నగర కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎండి డాక్టర్ చాపల వంశీకృష్ణ పాల్గొని ప్రసంగించారు. సభలో సీనియర్ జర్నలిస్టు కసుకుర్తి మాల్యాద్రి సంతాప్ సూచకంగా మౌనం పాటించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఖాన్ యాజ్దానీ ముఖ్యవక్తగా పాల్గొని రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో జర్నలిస్టులు ముఖ్యపాత్ర వహించాలని సూచించారు. అధికార పదవుల్లో ఉన్నవాళ్లు ఆధిపత్య మతాలకు సరికాదని అన్నారు. సభా కార్యక్రమానికి తొలుత

4



# ఫ్యామిలీ రెస్టారెంట్ల పేరుతో గోప్యంగా మద్యం విక్రయాలు

- ధనార్జనే ధ్యేయంగా భావించిన రెస్టారెంట్లు
- ప్రతి సీసాకి 10 నుంచి 15 రూపాయలు అదనపు వసూళ్ల
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న సంబంధిత శాఖ అధికారులు
- రెస్టారెంట్ల ప్రాంగణంలో సిట్టింగ్లు ఏర్పాటు
- దర్జాగా మందుబాబులు మద్యం సేవిస్తూ..
- నిత్యం ఏదో ఒక చోట వివాదాలు చెలరేగుతున్న వైనం
- ఎక్సైజ్ శాఖ నీ అడ్రస్ ఎక్కడ
- అసలు రెస్టారెంట్లు వద్ద మద్యం సేవించే అనుమతి ఎవరు ఇచ్చారు
- సింగరాయకొండలో ఇదీ తంతు



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 5)**

అమ్మ బోతే అడవి,,,,,,,, కొనబోతే కొరివి,,,,,,,, అన్నట్లుగా ఉంది సింగరాయకొండలో ఫ్యామిలీ రెస్టారెంట్ల పేరుతో పుట్టగొడుగుల్లాగా రోజురోజుకీ పుట్టుకు వస్తున్న ఫ్యామిలీ రెస్టారెంట్లు ఫ్యామిలీ రెస్టారెంట్లు ముసుగులో మద్యం సీసాలు పలు కంపెనీలకు సంబంధించిన మద్యం బాటిళ్లను ముందుగానే మద్యం షాపుల వద్ద పలువురు వ్యక్తులు తీసుకు వస్తూ ఫ్యామిలీ రెస్టారెంట్ల యాజమాన్యులు ఆ మద్యం సీసాలపై అదనంగా 10 నుంచి 15 రూపాయల వరకు అదనపు వసూలు చేస్తున్నారని మద్యం పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అయితే ఈ నేపథ్యంలో భాగంగా పగలు రాత్రి తేడా లేకుండా ఫ్యామిలీ రెస్టారెంట్ల పేరుతో సిట్టింగ్లు ఏర్పాటు చేసి అధిక రేట్లకు మద్యం విక్రయిస్తున్నారు రెస్టారెంట్లకు ఉత్తరం దక్షిణం దిశలో కూత వేటు దూరములో మద్యం షాపులు వెలసి ఉన్నాయి ఈ షాపుల వద్ద నుంచే మద్యం బాటిళ్లు ఫ్యామిలీ రెస్టారెంట్ల సమీపంలోకి ప్రత్యక్షమవుతాయి సందట్లో సడే మియా సామెతగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఫ్యామిలీ రెస్టారెంట్ల యాజమాన్యులు తమ రెస్టారెంట్లు ప్రాంగణం లోపల విలాసవంతంగా సిట్టింగులు ఏర్పాటు చేసి వారు ఇష్టానుసారముగా మద్యం బాబుల వద్ద ముక్కు పిండి వసూలు చేస్తున్నారని పలువురు మద్యం బాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మరొక ముఖ్య విషయం (తరువాయి 4లో...)

# చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా

## దామచర్ల సత్య

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, అక్టోబర్ 5)**

**రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు** నాయుడు గారి ఆశయాలకు అనుగుణంగా కష్టపడి పని చేస్తానని రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు యువత ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తారని రాష్ట్ర మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. మంగళగిరిలోని మారి టైం కార్యాలయంలో కుటుంబ సభ్యులు రాష్ట్ర మంత్రులు సహచర కార్పొరేషన్ చైర్మన్లు పార్టీ కార్యకర్తలను శనివారం దామచర్ల సత్య మారి టైం కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం సువిశాలమైన సముద్ర తీరాన్ని కలిగి ఉందన్నారు. ఓడరేవులు అభివృద్ధి చెందడం ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. రాష్ట్రంలో చిన్న ఓడరేవులు అభివృద్ధి చేయడం ద్వారా ఎంతో మంది మత్స్యకార కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 14 ఫిషింగ్ హార్బర్లు, మూడు పోర్టులు తోపాటు రాబోయే ఐదేళ్లలో 22 వేల కోట్లు పోర్టుల అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా ఏదైతే యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు దానికి అనుగుణంగా మారి టైం బోర్డు తరపున కృషి చేస్తామన్నారు. తనకు మరి టైం బోర్డు చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. మరి టైం బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ సందర్భంగా రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా (తరువాయి 4లో...)



# నెల్లూరులోనూ ఆపరేషన్ బుడమేరు





వారికి సహాయక చర్యలు చేపట్టేందుకు వరద ఉధృతి వల్ల ప్రభుత్వం సైతం అవస్థలు పడిరదని తెలిపారు. కానీ ఇలాంటి పరిస్థితులు మరెక్కడ జరగకూడదనే రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాల్లో ఆపరేషన్ బుడమేరును స్టార్ట్ చేశామని మంత్రి అన్నారు. ఈ క్రమంలోనే అన్నీ శాఖల అధికారులతో రివ్యూ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసలు కాలువల స్థితిగతులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతున్నామన్నారు. ఆ మేరకు ఆక్రమణల తొలగింపు ఖచ్చితంగా చేపట్టడం జరుగుతుందని మంత్రి ఘంటాపదంగా చెప్పారు. ఇందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. నిరుపేదలకు ప్రత్నామ్నాయ మార్గం చూపించి కాలువల్లో ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు.

# ప్రజల హక్కులకు భరోసా ఇచ్చేదే జర్నలిజం







డి. జె ఎఫ్ జిల్లా ప్రతినిధి లంకా రాజు స్వాగతం పలుకగా వ్యవస్థాపక కన్వీనర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ డీజే ఎఫ్ చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు హిందూ ఫోటోగ్రాఫర్ కొమ్ము శ్రీనివాస్ , సాక్షి ఫోటోగ్రాఫర్ ప్రసాద్, షణ్ముఖ వెలుగు ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్, ఉదయ అక్షరం ఫోటోగ్రాఫర్ శ్రీనివాసరావు తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో డీజే ఎఫ్ నగర అధ్యక్షులు జీ.శివాజీ, ఉపాధ్యక్షులు ఉబ్బా అశోక్, కోశాధికారి పి. సురేంద్ర, వ్యవస్థాపక అధ్యక్షులు బి. శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు పి సతీష్ , భక్తవత్సలం, నూక తోటి శరత్, పలువురు జర్నలిస్టులు ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా









శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కొండపల్లి శ్రీనివాస్, తోపాటు ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, మద్దులూరి మాలకొండయ్య, ఉగ్ర నరసింహారెడ్డి, గొట్టిపాటి లక్ష్మి, ధూళిపాల నరేంద్ర కుమార్, పత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, భాష్యం ప్రవీణ్, రఘురాం కృష్ణంరాజు, చింతమనేని ప్రభాకర్, నక్క ఆనంద్ బాబు, యార్లగడ్డ వెంకట్రావు, తోపాటు పలువురు కార్పొరేషన్ చైర్మన్లు రాష్ట్రస్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# ఫ్యామిలీ రెస్టారెంట్ల పేరుతో గోప్యంగా మద్యం విక్రయాలు

ఏమిటంటే రాత్రి సమయంలో తొమ్మిది గంటల దాటిన తర్వాత మద్యం దుకాణాలు మూసివేసిన తర్వాత మద్యం సీసాలు వాస్తవానికి దొరకవు ముందుగానే పథకం ప్రకారం గా ఫ్యామిలీ రెస్టారెంట్లు వారు మద్యం సీసాలు పలువురు వ్యక్తుల చేత తెప్పించుకొని గోపిముగా పలుచోట్ల నిలువ ఉంచుకుంటారు రాత్రి 9 గంటల సమయం దాటిన తర్వాత గంటకి మద్యం సీసాకి అదనంగా మరొక అదనంగా డబ్బులు వసూలు చేస్తూ వారు ఇష్టానుసారముగా వ్యవహరిస్తున్నారు. కానీ కనుచూపు మేర కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు ఫ్యామిలీ రెస్టారెంట్ లో జరుగుతున్న మద్యం విక్రయాలు విషయాలపై అక్కడే సిట్టింగ్ వేస్తున్న విషయంపై చర్యలు తీసుకున్న ఏ ఒక్క ప్రభుత్వ అధికారి కూడా ఇప్పటివరకు లేకపోవడంతో మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీ కొట్టు పాండ్ డబ్బాలు ఆసరాగా చేసుకుని అక్రమ విక్రయాలకు తెరలేపుతున్నారు. అధికారులకు ఫ్యామిలీ రెస్టారెంట్ గా చూపిస్తూ మద్యం ప్రియులకు సిట్టింగ్లు ఏర్పాటు చేస్తున్నారు. సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని ట్రంకు రోడ్డుకి ఇరువైపులా ఫ్యామిలీ రెస్టారెంట్లు పుట్టగొడుగుల్లాగా పుట్టక వచ్చినాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు ఫ్యామిలీ రెస్టారెంట్ల పై దాడులు చేసినట్లయితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మద్యం ప్రియులు చెప్పుకుంటున్నారు . కానీ ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేస్తారా అరికడతారా లేదా మాకు పట్టింది కాదు అంటూ మీన మేషాలు లెక్క వేస్తారా అన్న ప్రశ్న సందేహం వ్యక్తం అవుతుంది.

# పలువురుకి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి గొట్టిపాటి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, అక్టోబర్ 5)**

మంగళగిరిలో రాష్ట్ర ఏపీఐఐసీ నూతన చైర్మన్ మంతెన రామరాజు పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, అభినందనలు తెలిపారు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్. అనంతరం విజయవాడ ఆటోనగర్‌లోని టూరిజం కార్యాలయంలో ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నూకసాని బాలాజీకి మంత్రి స్వయంగా అభినందనలు తెలిపారు. అనంతరం వెలగపూడి సచివాలయంలో 20 సూత్రాల అమలు బోర్డు నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన లంకా దినకర్‌కి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలోని మారిటైం బోర్డు హెడ్ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యకి మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి , ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ముత్తుముల అశోక్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు నేడు భూమి పూజ



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 5)**

పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ వద్ద నిర్మించబోతున్న "వడ్డే ఓబన్న" విగ్రహ ఏర్పాటుకు నేడు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి హాజరై భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ సీనియర్ నాయకులు ఎనుముల కేశవరెడ్డి, చిన్న వెంకటరామిరెడ్డి, వడ్డే ఓబన్న విగ్రహ అధ్యక్షులు కొమెర అనంతరాములు, మాచర్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, టీడీపీ రాష్ట్ర యువత కార్యదర్శి కొమెర శివ, మంజుల పెద్ద అంజి, గుంజే కృష్ణ, మంజుల వెంకటేశ్వర్లు, మాచర్ల పట్టణ తెలుగు యువత జనరల్ సెక్రెటరీ కొమెర సాంబ,బత్తుల కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామికి ఘన సత్కారం





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 5)**

కొమరోలు మండలంలోని అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయునిగా పనిచేయుచున్న దాసరి గురుస్వామిని అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పొదిలి పట్టణం జెవివి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేవీవీ రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యా చారి మాట్లాడుతూ దాసరి గురుస్వామి సేవలు అనిర్వచనీయమని ఎక్కడ పనిచేసిన తన ప్రత్యేకతను చాటుకొని గురుస్వామి సర్వీసులో మూడుసార్లు ప్రభుత్వం నుండి ఉత్తమ అవార్డులు అందుకోవడం అభినందనీయమని తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి బి.దేవా ప్రసాదు , హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్ మాట్లాడుతూ గురు స్వామి ఉపాధ్యాయ రంగంలోనే కాకుండా అనేక అనేక సామాజిక రంగాల్లో కూడా ఎన్నో సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు మన్ననలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు జి ఐజక్ బాబు, పివి కొండయ్య, బాల నరసయ్య చౌదరి, గోనె శ్రీనివాసులు,ఎం వి శ్రీనివాసులు, మూస జాని విక్రమార్క్, మోహన్ రావు, హరిబాబు ,బాజీ చిట్టెంశెట్టి, వెంకట కృష్ణారావు, మానవతా సేవా సంస్థ ప్రకాశం జిల్లా కన్వీనర్ కె ఎలమందరెడ్డి, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఈ పంట నమోదును ఆకస్మిక తనిఖీ చేసిన ఏడిఏ బాలాజీ నాయక్



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, అక్టోబర్ 5)**

ఈ క్రాప్ నమోదు చేసిన పంట పొలాలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ ఆకస్మిక తనిఖీ శనివారం నిర్వహించారు. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ 2024 సంవత్సరానికి సంబందించి ఈ క్రాప్ చేయించుకున్న పంటలను అంకేపల్లి, వేమవరం, సన్నమూరు, గుండ్ల సముద్రం గ్రామాలల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన పంటల రికార్డులను, పంట వివరాలను ఏ డి ఏ బాలాజీ నాయక్ క్షేత్ర పరిశీలన చేశారు. అలాగే ఏ డి ఏ తో పాటు ఏ వో వెంకటేష్ పంట ల ను పరిశీలించారు. శని వారం ధర్మవరం, తంగేళ్ల, అయ్యప్ప రాజు పాలెం, చిమట, కాకర్ల గ్రామాలల్లో పంట నమోదు చేసుకున్న కంది, సజ్జ వంటి రైతుల యొక్క పంటపొలాలను సూపర్ చెక్ చేశారు. ఈ కార్యక్రమలో పలు గ్రామాలకు చెందిన రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## దామచర్లను కలిసిన టీడీపీ అధికార ప్రతినిధి శాసనాల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఛైర్మన్‌గా దామచర్ల సత్య ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళగిరిలోని రాయల్ కన్వెన్షన్ హాల్ జరిగింది. ఈ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో ఇంకా మంచి పదవులు పొందాలని వీర బ్రహ్మం ఆకాంక్షించారు.

## ట్రైసైకిల్ అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
హనుమంతునిపాడు మండలం హనుమంతాపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడైన భాద్దిపూడి జాన్ అభ్యర్థన మేరకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్‌ను వారి సహాయార్థం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ తను కోరిన వెంటనే తనకు బ్యాటరీ వాహనం అందజేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బూచేపల్లికి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీనేత ఎన్నాబత్తిన కార్తీక్ యాదవ్



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 5)
ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు విజయవంతంగా చేపట్టిన దర్శి ఎమ్మెల్యే డైనమిక్ లీడర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని శనివారం నాడు ప్రత్యేకంగా సింగరాయకొండ మండలం సోమరాజు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నా బత్తిన సరోజనమ్మ తనయుడు వైసీపీ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్నా బత్తిన కార్తీక్ యాదవ్ మర్యాదపూర్వకంగా శివప్రసాద్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి నేతలు కొద్దిసేపు జిల్లా రాజకీయ స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఎన్నాబత్తిన కార్తిక్ యాదవ్‌కి పూర్తిస్థాయిలో మా వంతు సహకారాలు అందిస్తామని జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఎన్నా బత్తిన కార్తీక్ యాదవ్ తెలిపారు. పార్టీలో అందరూ సమానమైన ప్రతి ఒక్కరూ పార్టీకి కష్టపడి పనిచేయాలని పార్టీ ప్రతి కార్యకర్తని ప్రతి నాయకుడిని ప్రతి ఓటరునీ అక్కున చేర్చుకొని పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని కార్తీక్ యాదవ్ బూచేపల్లి పూర్తిస్థాయిలో ఆయనకి భరోసా కల్పించారు.

## వరద బాధితులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి మనుమరాలు అమైరా ఆర్థిక సాయం

### పుట్టినరోజు సందర్భంగా రూ.5లక్షలు అందజేత





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 5)
పుట్టినరోజు సందర్భంగా విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5 లక్షలు అందించారు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మనుమరాలు అమైరా. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతిరెడ్డి, అమైరా, రణదేవ్ రెడ్డిలు కలిసి చెక్కు అందజేశారు. అమైరాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు వరద బాధితుల కోసం రూ.5 లక్షలు అందజేయడంపై నారా లోకేష్ అభినందించారు.

# వీధి కుక్కల నియంత్రణకు ఏబీసీ మానిటరింగ్ ఏర్పాటు చేయాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
యానిమల్ బర్త్ కంట్రోల్, వీధి కుక్కల నియంత్రణ గురించి యానిమల్ హుస్బెండరీ డిపార్ట్మెంట్,నగరంలో గల పలు ఎన్జీవో సంఘముల ప్రతినిధులతో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కమీషనర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ అవగాహనా సదస్సులో భాగంగా, ఒంగోలు నగరంలోని వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సూచించిన స్నేహ్ యానిమల్ వెల్ఫేట్ సొసైటీ వారితో వీధి కుక్కలను పట్టించి, వాటికీ జియో టాగింగ్ చేసి, వాటికి కుటుంబ నియంత్రణ చేపించి వాటిని తిరిగి ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలి పెట్టాలి అనే విధముగా ఆదేశాలు ఇచ్చారు అని కమీషనర్ తెలిపారు. ఈ సందర్భంగా, ఎన్జీవో సంఘాల ప్రతినిధులు , వీధి కుక్కల నియంత్రణకు ఏబీసీ మానిటరింగ్ ఏర్పాటు చేయాలి అని, అలానే ఆ కమిటీలో ఎన్జీవో సంఘాలకి కూడా సభ్యత్వం కల్పించాలి అని కమీషనర్‌ను కోరారు. దీనికి స్పందనగా, మన ఒంగోలు నగరంకి ఏబీసీ మానిటరింగ్ కమిటీని గౌరవ కమీషనర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయటం జరిగింది అని, ఎన్జీవో సంఘాలని వారిని కూడా సభ్యులుగా ఏర్పాటు చేస్తామని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ తెలిపారు. అలానే, వీధి కుక్కల కుటుంబ నియంత్రణకు అవసరం ఐన అన్ని సదుపాయాలను కొత్త మామిడిపాళెం దగ్గరలో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసామని, కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అవసరం ఐన ఆపరేషన్ థియేటర్స్ ఏర్పాటు చేయటం చివరి స్టేజి లో ఉంది అని అది పూర్తి ఐన వెంటనే ఒక 10 రోజులలో ప్రారంభిస్తాము అని కమీషనర్ తెలిపారు. ప్రారంభించే లోపు, ఎన్జీవో సంఘాల ప్రతినిధులు, అనిమల్ హుస్బెండరీ డిపార్ట్మెంట్ వారు వాటిని పరిశీలించి ఇంకను ఏబీసీ కంట్రోల్ కోసం అవసరములు ఉన్నయెడల వాటిని వెంటనే ఏర్పాటు చేయగలమని కమీషనర్ ఈ సందర్భంగా తెలిపారు. అలానే, నగరంలో మామిడిపాళెం మరియు త్రోవగుంటలో లైసెన్స్ లేకుండా కొనసాగుతున్న స్లాటర్ హౌసెస్‌ని వెంటనే తీసివేయాలి అని ఎన్జీవో సంఘాల ప్రతినిధులు కమీషనర్‌ని కోరారు. ఈ రోజు జరిగిన అవగాహనా సదస్సులో కమీషనర్‌తో పాటు, నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్‌వైజర్లు, యానిమల్ హుస్బండారీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, నగరంలో గల పలు ఎన్జీవో సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వీవోఏలకు ఆరు నెలల బకాయిలు వెంటనే చెల్లించాలి

### వీవోఏ సంఘం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
వీవోఏలకు ఆరు నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని వివో ఏ సంఘం ప్రకాశం జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద వివో ఏల సమస్యలపై ధర్నా మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వీవోఏ సంఘం ప్రకాశం జిల్లా కమిటీ అధ్యక్షులు ఎం. గంగాధర అధ్యక్షత వహించి మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని జిల్లాలో ఈపాటికి వందల సంఖ్యలో విఓఏ లను తొలగించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి తొలగించిన విఓఏ లను వెంటనే వీధిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలానే ఆరు మాసాల నుంచి వేతనాలు రారి పరిస్థితిలో ఉన్నారు అని తెలిపారు. వెంటనే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలని, బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని,15సంఘాల లోపు ఉన్న విఓఏ లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ,జెండర్ సమస్య లేకుండా చేయాలని ఇంకా అనేక సమస్యలు వెంటాడుతూ ఉన్నాయి. ఈ సమస్యలపై దృష్టి పెట్టి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చెప్పి కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా వీవోఏల తోటి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని గంగాధర తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, వివోఏ సంఘం ఉపాధ్యక్షులు దూదేకుల జెరీనా , కాశీరత్నం, అజరాభి, శ్రీదేవి,భ్రమరాంభ, ఈశ్వరమ్మ తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించి పాల్గొన్నారు..







# అక్రమ ఇసుక తవ్వకాలును పరిశీలన అంచనాలు వేసిన జిల్లా మైనింగ్ అధికారులు

### రైల్వే మార్జిన్, స్ట్రైట్ కట్ కరకట్టలు పరిశీలన
### పాల్గొన్న జిల్లా మైనింగ్ రెవెన్యూ అధికారులు



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, అక్టోబర్ 5)
మండలంలోని పందిళ్లపల్లి, రామన్నపేట, వేటపాలెం పంచాయితీల పరిధిలో విజయవాడ-చెన్నై రైల్వే లైన్ హద్దులు, మార్జిన్స్‌లలో అడ్డగోలుగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్న విషయమై ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జర్నలిస్టు నాగార్జున రెడ్డి చేసిన ఫిర్యాదు విషయమై శనివారం ఉదయం జిల్లా మైనింగ్ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అక్రమ తవ్వకాలను పరిశీలించి, తవ్వకాలు జరిగిన పరిమాణాలను అంచనాల కొరకు పారామీటర్ పాయింట్స్ ని నమోదు చేశారు. మైనింగ్ రెవెన్యూ అధికారులు పరిశీలించిన వాటిలో పందిళ్ళపల్లి రెవిన్యూ సర్వే నంబర్ 25 లెప్రసీ కాలనీకి దక్షిణం వైపు అక్రమ తవ్వకాలు జరిగిన ప్రాంతాలను పరిశీలించారు.పందిళ్ళపల్లి గ్రామ సర్వేనెంబర్ 239/9, 243/5 లలో రైల్వే లైన్ మార్జిన్స్, అసైన్డ్ భూముల్లో తవ్వకాలు జరిగిన ప్రాంతాలను పరిశీలించి అంచనా వేశారు. వేటపాలెం రెవిన్యూ గ్రామ సర్వే నెంబరు 257/2 నందు సుమారు ఒకటిన్నర ఎకరం భూమిలో జరిగిన అక్రమ తవ్వకాలను పరిశీలించి అంచనాలు వేశారు. వేటపాలెం స్ట్రైట్ కట్ మీద రైల్వే బ్రిడ్జి అప్రోచ్మెంట్స్ పై తవ్వకాలను పరిశీలించారు. పట్టాలు రద్దు కు సిఫార్సు చేస్తాం: మైనింగ్ అధికారులు అక్రమ తవ్వకాలకు బాధ్యులైన పట్టాదారులను గుర్తించి పట్టాలు రద్దు చేయడానికి రెవెన్యూ శాఖకు సిఫారసు చేయడంతో పాటు అంచనాలను వేసి పెనాల్టీలను విధిస్తామని వాల్టా, అసైన్డ్ చట్టాలను పొల్లంగించినందుకు కేసులు నమోదు చేయాలని సిఫారసు చేస్తామని జిల్లా మైనింగ్ అధికారులు తెలిపారు.

## ఆదూరుపల్లి నీటి కుంట నుంచి అక్రమ మట్టి రవాణా

### ఆ నాయకుడి తీరు మార్చుకోవాలి లేదంటే పోరాటం తప్పదు
### కుంకు బాలయ్య నాయుడు





(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 5)
మట్టి అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. మండలంలోని పలు చెరువుల నుండి మట్టి అక్రమ రవాణా చేసిన సంగతి అందరికి తెలిసిందే. అయితే శనివారం ఉదయం నుంచి మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో స్మశాన వాటిక పక్కనే ఉన్న ప్రభుత్వ నీటి కుంట నుండి అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి అండ దండలతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుడి అండ దండలతో ఇలా అక్రమంగా మట్టిని తరలించడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తోలడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఇదే గ్రామంలో ఇంటి నిర్మాణాల కోసం మట్టి తోలుకుంటుంటే సదరు అధికార పార్టీకి చెందిన స్థానికంగా ఉన్న నాయకుడు తోలేందుకు వీలులేదని తన బలాన్ని ఉపయోగించి పేదలు ఇళ్లకు మట్టిని తోలుకుంటుంటే ఆపివేయడం జరిగినదని బిజెపి సీనియర్ నాయకుడు తెలపడం జరిగినది.ఆ గ్రామానికి చెందిన నాయకుడి అండదండలతో శనివారం అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తోలడం చర్చనీయాంశ మైంది. పేదలు తమ ఇళ్లకు మొరం మట్టి తోలుకుంటే ఓర్చుకోలేని ఆ నాయకుడు ఇవాళ నీటి కుంట నుండి మట్టిని ఎలా తోలుకుంటా దని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయంపై చేజర్ల మండల రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు వివరణ తెలుపుతూ గతంలో మాకు సంబంధించిన ఆదురుపల్లికి చెందిన స్థానికులు వారి ఇంటి అవసరాలకు రెండు ట్రిప్పులు మట్టి తోలుకోవాలంటే కూడా అదే నాయకుడు తోలెందుకు వీలు లేదంటూ అడ్డుపడి ఆపడం జరిగినది.మరి ఇప్పుడు ఎలా ఆయన ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని ఎలా తోలు తాడంటూ అధికారులకు ఈ విషయం తెలియజేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదలకు ఒక న్యాయం పెత్తందారికి ఒక న్యాయం అంటూ అధికార పార్టీకి చెందిన నాయకుడిని ప్రశ్నిస్తూ వివరణ ఇచ్చారు.

## శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి కొండ్రెడ్డి ప్రత్యేక పూజలు






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 5)
శ్రీదేవి శరన్నవరాత్రుల నేపథ్యంలో నెల్లూరు నగరంలోని దర్గామిట్టలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారికి నెల్లూరు విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శనివారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆయన శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి స్వాగతం పలికారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న వారిలో కొండ్రెడ్డి రంగారెడ్డి కుటుంబ సభ్యులు ఉన్నారు

## దామచర్ల సత్య, నూకసానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జనార్ధన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, అక్టోబర్ 5)
విజయవాడ నందు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా అధికారంగా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీ కి శుభాకాంక్షలు తెలిపారు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు.



# రివ్యూ పిటిషన్లను తిరస్కరించటం సుప్రీంకోర్టు మనువాదానికి నిదర్శనం

## ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల సవరణపై హక్కు పార్లమెంటుదే
## రివ్యూ పిటిషన్ల కొట్టివేతపై దళిత నేత నీలం నాగేంద్రరావు తీవ్ర ఆగ్రహం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)**

ఎస్సీ, ఎస్టీ సబ్ కోటా తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను తిరస్కరించటం సుప్రీంకోర్టు మణువాదానికి నిదర్శనమని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సాధారణంగా న్యాయదేవత కళ్ళకు గంతలు కడతారని, సుప్రీంకోర్టు ధర్మాసనం తన చెవులకు గంతలు కట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయాన్ని ప్రభావితం చేసే జాతి, లింగం, సంపద, అధికారం వంటి అంశాలను న్యాయ దేవత చూడకుండా, ఆమె నిష్పక్షపాతంగా ఉండేలా, వ్యత్యాసాలను గుర్తించకుండా గుడ్డిగా ఉంటుందని ప్రజలకు చెప్పేందుకు న్యాయ దేవత కళ్ళకు గంతలు కడతారని నాగేంద్ర తెలిపారు. అయితే ఎస్సీ కులస్తులు సబ్ కోటా తీర్పుపై దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లను వినేందుకు ధర్మాసనం నిరాకరించడం అన్యాయమన్నారు. ఉరిశిక్ష పడ్డ ఖైదీల ఆఖరి కోరిక వింటున్నారని, కానీ సబ్ కోటా తీర్పుపై ఎస్సీల వాదన మాత్రం విన లేదన్నారు. సుప్రీం కోర్ట్ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రాథమిక హక్కులను కాలరాసేలా ఉందన్నారు. ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 గా ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ, రివ్యూ పిటిషన్ దాఖలు చేయడాన్ని సుప్రీంకోర్టు అనుమతించి ఉంటే, కోర్టుల పట్ల సామాన్య ప్రజలకు నమ్మకం, గౌరవం పెరిగి ఉండేదన్నారు. సబ్ కోటాపై రాష్ట్రాలకు హక్కు లేదని తీర్పు చెప్పిన జస్టిస్ బేలా త్రివేది కూడా రివ్యూ పిటిషన్ను తిరస్కరించటం ఆశ్చర్యం కలిగించిందన్నారు. జీవ పరిణామ క్రమంలో మానవుడు అనేక దశలను దాటుకుంటూ, నాగరికతను, సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ



ముందుకు సాగుతున్నాడన్నారు. అయితే సుప్రీం కోర్టు తీర్పు మనిషిని మనిషిగా చూడలేని మనుస్మృతి కాలపు రచ్చబండ తీర్పు కంటే అన్యాయంగా ఉందన్నారు. మీ తీర్పులో లోపం ఉందీ అని ఒక దళితుడు చెబితే, దళితులు మమ్మల్నే ప్రశ్నిస్తారా అనే అహం తప్ప, సుప్రీంకోర్టు తీర్పులో జవాబుదారీతనం కనిపించ లేదన్నారు. కోర్టు ప్రాథమిక విధి కక్షిదారుడు చెప్పే అంశాన్ని వినటమన్నారు. కక్షిదారుడికి చెప్పుకునే అవకాశమే లేకుండా చేసేది కోర్టు ఎలా అవుతుంది? అని నాగేంద్ర ప్రశ్నించారు. దేశంలోని దళితులు గానీ, ప్రపంచంలోని అణగారిన జాతులు గానీ నేడు అనుభవించే ఏ హక్కు కూడా పోరాడకుండా రాలేదని, దళిత జీవనం నిత్య సంఘర్షణలతో కూడిందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో సుప్రీం కోర్ట్ తీర్పు శిలాశాసనం కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంటరీ వ్యవస్థ సుప్రీమ్ అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంచకుండా సుప్రీంకోర్టు ఏడు దశాబ్దాల పాటు అడ్డుపడిందన్నారు. 70 ఏళ్ల పాటు రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకుండా అడ్డుకున్న సుప్రీంకోర్టు, అగ్రకులాల పేదలు ఎంత మంది ఉన్నారో కూడా లెక్క తేల్చకుండా కేంద్ర ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు ఇస్తే తలూపిందన్నారు. మనువాద ప్రభుత్వాలు దళితులు ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారని, ఇందుకోసం అనేక వ్యవస్థల సహకారం ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని బలహీనపరిచేలా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమించిన దళితులు మోడీ ప్రభుత్వం మెడలు వంచితే, పార్లమెంటు సుప్రీం తీర్పు సరి చేసిందన్నారు. ప్రతికూల పరిస్థితులపై పోరాడటం దళితులకు ఇదే మొదలు, ఇదే చివర కాదని, పోరాటం దళితుల జీవనశైలిలో భాగం అన్నారు. రాజ్యాధికార లక్ష్యాన్ని నిర్లక్ష్యం చేసినందు వల్లే, మాతృదేశంలో దళితులు న్యాయం ధర్మం అడుక్కోవాల్సి వస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో దళితులు నిరాశ పడవద్దని, ఆందోళన చెందవద్దని, పార్లమెంటరీ వ్యవస్థను ప్రశ్నిద్దామన్నారు. అధికారం అవకాశం జ్ఞానం ఏ ఒక్కరి సొంతం కాదన్నారు. దళితులు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాలను గమనిస్తున్నారన్నారు. తిరుపతి లడ్డు కల్తీ ఘటనపై ఆఘమేఘాల మీద సీబీఐ డైరెక్టర్ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించిన సుప్రీం కోర్టు కారంచేడు, చుండూరు లాంటి దళిత నరమేధాలపై ఏనాడు సీబీఐ విచారణకు ఆదేశించలేదన్నారు.

## శ్రీ జ్వాలాముఖి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి









**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 5)**

తోటపల్లి గూడూరు మండలం వరిగొండలో శ్రీ జ్వాలాముఖి అమ్మవారిని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. సోమిరెడ్డికి సంప్రదాయ స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ మర్యాదలతో అర్చకులు సత్కరించారు. దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు సోమిరెడ్డి. జ్వాలాముఖి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి హామీ ఇచ్చారు.

## జవాబు పత్రాల కోడింగ్ కేంద్రం తనిఖీ

### ఆకస్మికంగా తనిఖీ చేసిన వైస్ ఛాన్సలర్
### అవాంతరాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)**



ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన జవాబు పత్రాల కోడింగ్ కేంద్రాన్ని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి శనివారం మధ్యాహ్న సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం బి.ఎడ్. మొదటి సెమిస్టర్ జవాబు పత్రాల కోడింగ్ ప్రక్రియ ప్రారంభమైనది. ఈ సందర్భంగా వి.సి. ప్రొఫెసర్ మూర్తి కోడింగ్ కేంద్ర ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న డాక్టర్ ఆర్.శ్రీనివాస్‌తో మాట్లాడారు. కోడింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన మేరకు అందుబాటులో ఉన్న సిబ్బందిని వినియోగించు కోవాలని వి.సి.ప్రొఫెసర్ మూర్తి ఆయనకు సూచించారు. అనంతరం కంట్రోల్ బండిల్ పేపరును విసి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి నిశితంగా పరిశీలించారు. ఒక్కో కంట్రోల్ బండిల్ నందు 40 మంది విద్యార్థులకు సంబంధించిన మార్కులు పొందు పరిచే విధంగా రూపొందించడం జరిగిందని ఇన్చార్జి డాక్టర్ శ్రీనివాస్ వి.సి.ప్రొఫెసర్ మూర్తికి తెలియ జేశారు. కోడింగ్ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, అదే విధంగా కోడింగ్ పనులు పూర్తి అయిన వెంటనే జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. మూల్యాంకనం కోసం అవసరమైన ఏర్పాట్లను కూడా వెంటనే పూర్తి చేసుకోవాలని అన్నారు.బి.ఎడ్ మొదటి సెమిస్టర్ జవాబు పత్రాల కోడింగ్, మూల్యాంకనం వ్యవహారానికి సంబంధించి ఎటువంటి అవాంతరాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వి.సి.ప్రొఫెసర్ మూర్తి, కోడింగ్ కార్యక్రమం నిర్వాహకులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.టి.ఈ. డాక్టర్ అమృత వల్లి, పరీక్షల విభాగం పర్యవేక్షకులు సూడా శివ రామయ్యతో పాటు పరీక్షల విభాగం సిబ్బంది,కోడింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో నివాసస్థుల సమస్యల పరిష్కార నిమిత్తం సందర్శన

### తాగునీరు, డ్రైనేజీ, నీరు, చెత్త సమస్యలు మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి
### ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ దృష్టికి
### భగత్ సింగ్ కాలనీ టిడ్కో కాపురస్తుల సమస్యలు పరిష్కరిస్తాం
### జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 5)**

జనసేన పార్టీ సిటీ క్రియాశీలక సభ్యులు ఫిర్యాదుతో భగత్ సింగ్ కాలనీకి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, స్థానిక డివిజన్ నాయకులు సుల్తాన్ భాష అక్కడకి వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుకుల కిషోర్ మాట్లాడుతూ దుర్గంధపు నీరు బయటకు వెళ్లేందుకు గత ప్రభుత్వాలు బకాయిలు చెల్లించక ఎస్టిపిని రన్ చేయకశపోవడమే కారణమన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి డ్రైనేజ్ సమస్య కొంతవరకు సమస్య పరిష్కారమైనప్పటికీ శాశ్వత పరిష్కారం చూపే దిశగా నాయకులను సంప్రదిస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్ళలో నివాసం ఉంటున& నవారి సమస్యలను మంత్రి పొంగూరు నారాయణ, ఏపి టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌బాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. నీరు పడుగుపాడు నుంచి రావడం వల్ల కొంత జాప్యం జరుగుతుందన్నారు. మూడు రోజులకు ఒకసారి నీరు ఇబ్బందిగా ఉంది. ట్యాంకర్ల తో అందించినప్పటికీ మూడు ఫ్లోర్లు పైకెక్కాలంటే ఇబ్బందిగా ఉంది అన్నారు.అట్లే రంగు మారిన కలుషితమైన నీరు అందుతుందని ప్రజలు తెలిపారు. ముఖ్యంగా నెల్లూరు నగరంలో నారాయణ పేదలందరినీ పిలిచి మరీ ఇల్లు ఇస్తాను, అదేవిధంగా ప్రతి ఇంటికీ మంచినీరు కనెక్షన్,అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే విధంగా ముందుకు నడుస్తున్నారు. చుట్టూ ఉన్న చెత్త ఎవరికి వారు బాధ్యత తీసుకోవాల్సిందే. మన ఇంటి వెనక వేసే చెత్త మరో ఇంటి ముందుకు వస్తుందని దానికి స్థానికులు అందరూ కలిసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సమస్యల కుంపటిలో వదిలి వెళ్ళిన వైసీపీ ప్రభుత్వ వైఖరిని సరిదిద్దడానికి టైం పడుతుందని ప్రజలందరూ సమయమనం పాటించాలన్నారు.

## మాగుంట కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ, మాజీ శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణ







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 5)**

స్వర్గీయ మాగుంట పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన కారణంగా నెల్లూరులోని వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్వతమ్మ చిత్రపటానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ , రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ , మాజీ శాసనమండలి సభ్యులు వాకాటి నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీరెడ్డి, బిజెపి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ రెడ్డి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ లు నివాళులర్పించారు. అనంతరం మాగుంట కుటుంబ సభ్యులైన మాగుంట గీతలతా రెడ్డి, మాగుంట మమతమ్మ, మాగుంట నిఖిల్‌రెడ్డి, మాగుంట సుబ్బరామరెడ్డి , మాగుంట సుమాలిని రెడ్డికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కార్పొరేషన్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 5)**

తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఏపీ టూరిజం, 20 సూత్రాల కమిటీ, ఏపిఐఐసి, చైర్మన్లు గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీ, శివరామరాజు, లంకా దినకర్ బాబుకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వై.పాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఏరిక్సన్ బాబు, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శతమానం శిల్క్స్ షోరూం ప్రారంభం






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 5)**

నెల్లూరు నగరంలోని అన్నమయ్య సర్కిల్ ఇస్కాన్ సిటీ నూతన శతమానం శిల్క్స్ షోరూం ప్రారంభానికి శతమానం శిల్క్స్ ప్రొప్రైటర్ భాగ్యశ్రీ,నాగలక్ష్మి, హేమలు పాల్గొని... బంధుమిత్రులతో కలిసి నూతన శతమానం శిల్క్స్ షోరూంను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ నూతన షోరూంలో మహిళలు నచ్చే విధంగా,ఆకర్షించే విధంగా శారీస్ అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా శతమానం శిల్క్స్ ప్రొప్రైటర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని ఇస్కాన్ సిటీకి పోయే రహదారిలో శతమానం శిల్క్స్ షోరూంను ప్రారంభించామన్నారు. ఈ షోరూంలో శారీ 300 రూపాయలు నుంచి ప్రారంభమై రూ.70 వేల వరకు శారీస్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ షోరూం ప్రారంభం సందర్భంగా 10 శాతం నుంచి 15 శాతం వరకు ఆఫర్ అందుబాటులో ఉందని, నెల్లూరు నగర ప్రజలందరూ శతమానం షోరూంను సందర్శించి ఆదరించాలని కోరారు.

## కంభం పట్టణంలో కోలాహలంగా దసరా సంబరాలు



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 5)
కంభం పట్టణంలో దసరా ఉత్సవాలు సినిమాహాలు సెంటర్ దగ్గర పిల్లలు పెద్దలు కలిసి ఆనందంగా రెట్టింపు ఉత్సాహంతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా నెహ్రూ నగర్ నుంచి అమ్మవారిశాల వరకు కోలన్న ఆడుతూ అట పాటలతో దసరా పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుక చూసేందుకు స్థానిక ప్రజలు భారీగా చేరుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

## దేవీశరన్నవరాత్రులలో త్రిశక్తుల ఆరాధన, వైరాగ్యం

### ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
దేవీశరన్నవరాత్రులలో త్రిశక్తుల ఆరాధన,వైరాగాలను కలిగిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. కేశవస్వామిపేటలో లలితాశ్రమంలో జరుగుతున్న దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో ఆయన త్రిశక్తుల వైభవంపై ప్రసంగించారు. మహాసరస్వతి వాక్కుని, మహాలక్ష్మి ఐశ్వర్యాన్ని , మహాదుర్గ శక్తిని ప్రసాదిస్తుందన్నారు. ఉపసన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులుని లలితాశ్రమం మాతాజీ విజ్ఞానంద సరస్వతి అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో స్వయంపాకుల కోటేశ్వరశర్మ, అగస్త్యరాజు శివయ్య, నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ, ఓ ప్రసాద్, గుర్రం కష్ణ, చిలకపాటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావుకు ఉత్తమ సేవా పురస్కారం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 5)
ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పొదిలి పట్టణంలోని స్థానిక జెవివి కార్యాలయంలో గాండ్ల సంక్షేమ సంఘం పొదిలి యూనిట్ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావును జన విజ్ఞాన వేదిక రాష్ట్ర, జిల్లా నాయకులు కె సుబ్రహ్మణ్యం దాసరి గురుస్వామి ఘనంగా సత్కరించారు. వెంకటకృష్ణారావు గత ఐదు సంవత్సరాలుగా చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్, మేమెంటోలు భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు తన గాండ్ల సామాజిక వర్గానికి కూడా తోడ్పాటు నందిస్తున్న వెంకటకృష్ణారావును అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం దాసరి గురుస్వామి మాట్లాడుతూ కృష్ణా రావు సేవలు అభినందనీయమని తెలిపారు. సన్మాన గ్రహీత వెంకట కృష్ణ రావు మాట్లాడుతూ నాకు వీలైనంతవరకు విద్యార్థులకు, ఇతరులకు తోడ్పాటు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హబీబుల్ల ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, మదార్ వలి, జెవివి నాయకులు బి దేవప్రసాద్, జి ఐజక్ బాబు, గోనె శ్రీనివాసులు చౌదరి, పివి కొండయ్య, బాల నరసయ్య, మూస జాని విక్రమార్క్, హరిబాబు, మోహన్‌రావు, పాల్గొని అభినందించారు.

# చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

### అన్నపూర్ణ దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు

### వాసవి అమ్మవారికి ధన్యాభిషేకం నిర్వహించిన లక్ష్మి పద్మావతి













(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 5)
చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు శనివారం శ్రీ పార్వతీ దేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవ రావు సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతల చే కుంకుమ అర్చన, నవావరణ పూజ,నగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు అర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామ సోస్త్రం, పారాయణం, నైవేద్యం, హారతి, తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు.శ్రీదేవి శరన్నవరాత్రి సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో మహిళా భక్తులతో కలసి అమ్మవారికి ధాన్యాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వయంగా తీసుకువచ్చిన ధాన్యంతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించడం విశేషంగా జరిగింది. ఆదివారం శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శన భాగ్యం కలిగిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు,శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, సువర్చల, ఏ అరుణ, చీమకుర్తి కి చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకాణి నోరు అదుపులో పెట్టుకో లేకుంటే గబ్బు పట్టిపోతావ్

### నువ్వు వస్తావా..నీ చెంచాలను పంపిస్తావా

### ముత్తుకూరులో చేస్తున్న పనులను చూపిస్తాం

### శ్మశానానికి, ఆర్అండ్ఆర్ కాలనీల కమ్యూనిటీ హాళ్లకు మట్టి తోలితే అంత కడుపు మంట ఎందుకో ?

### ఐదేళ్లుగా తాను గబ్బు పట్టించిన శ్మశానాన్ని ఇప్పుడు బాగుచేస్తుంటే ఓర్చుకోలేకపోతున్నావ్

### కలలో కూడా కాకాణికి మట్టి, గ్రావెల్ గుర్తుకొస్తున్నాయని ఎద్దేవా

### ముత్తుకూరు శ్మశానంలో సర్పంచ్ బూదూరు లక్ష్మి, తదితర నాయకులతో కలిసి

### మీడియాతో మాట్లాడిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్

### కాకాణి గోవర్ధన్ రెడ్డికి ముత్తుకూరు టీడీపీ నేతల స్వీట్ వార్నింగ్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 5)



ముత్తుకూరు శ్మశానం ఐదేళ్లుగా అభివృద్ధికి నోచుకోక వ్యర్థాలతో నిండిపోయింది. వైసీపీ నాయకులకు చేతకాని అభివృద్ధిని మా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేసి చూపిస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. అభివృద్ధిని ఓర్వలేక కాకాణి గోవర్ధన్ రెడ్డి నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నాడని ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో ముత్తుకూరు ఆర్ అండ్ కాలనీల్లోని మూడు కమ్యూనిటీ హాళ్లను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. చిన్నవానకే కమ్యూనిటీ హాళ్ల ఆవరణ జలమయమవుతుండటంతో ప్రజలు పడిన కష్టాలు కాకాణికి తెలుసా అన్నారు. ఈ రోజు అభివృద్ధి జరుగుతుంటే స్వాగతించాల్సిందిపోయి కొంచెమైనా సిగ్గు, శరం, జ్ఞానం లేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. ఓ వైపు శ్మశానానికి, కమ్యూనిటీ హాళ్ల వద్దకు మట్టి తోలుతుంటే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు అమ్ముకుంటున్నారని కారు కూతలు కూస్తున్నాడు. రూ.2 వేలకు, రూ.3 వేలకు మట్టి అమ్ముకోవాడినికి వాళ్లేమైనా కాకాణిలా బేవార్స్ లా .. గత ఐదేళ్లుగా అమ్ముకుంటున్న అలవాటును కాకాణి మరిచిపోలేకపోతున్నట్టున్నాడు. అందరూ తనలాగా రోజూ సాయంత్రానికి కరోనా ప్యాలెస్ లో కూర్చుని కౌంటింగ్ మిషన్లతో లెక్కేసుకుంటురన్నుకుంటున్నాడు. గ్రావెల్, మట్టికి రేటుకట్టి ఏరియాకు ఒక చెంచా నాయకుడితో దండకాలు చేయించుకున్న రోజులే కాకాణికి ఇంకా గుర్తుకొస్తున్నాయి. అలాంటి దౌర్భాగ్యపు అలవాట్లు మా నాయకులకు లేవని గుర్తుంచుకో కాకాణీ అన్నారు. సోమిరెడ్డి కుటుంబం గురించి మాట్లాడే అర్హత నీకు ఎక్కడిదని ప్రశ్నించారు. నీకు దమ్ము ఉంటే మీ ముత్తుకూరు వైసీపీ నాయకులనే శ్మశానంలోకి పంపించు..మట్టి ఎక్కడ తోలారో చూస్తారు అన్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసిన తర్వాత...కరోనా ప్యాలెస్ లో కూర్చుని కారుకూతలు కూస్తున్న నీ నోట్లో మీ నాయకులే ఊస్తారని గుర్తుంచుకోమన్నారు. ఆత్మీయులకు ఎవరైనా కనీస వీడ్కోలు పలికేందుకు శ్మశానానికి వస్తే అక్కడ వాతావరణం కాస్తయినా బాగుండాలి. అసలు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేరు ఎత్తాలంటేనే మాకు అసహ్యంగా ఉందని ఎద్దేవా చేశారు. అధికారం, అక్రమ సంపాదన లేకుండా మూడు నెలలు కూడా గడపలేక తనకలాడిపోతున్నాడు. చంద్రమోహన్‌రెడ్డి పేరు ఎత్తకుండా కాకాణికి పూట గడవని పరిస్థితి ఏర్పడింది. పాపం గోవర్ధన్ రెడ్డి పరిస్థితి చూస్తే జాలేస్తోందని చురకలు అంటించారు.

## అశ్లీత నృత్య కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 5)
దసరా శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారిశాల ఆలయ కమిటీ సభ్యులు రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించిన 7 మంది ఆలయ కమిటీ సభ్యులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు తహసీల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా సరే ఆర్కెస్ట్రా ముసుగులో రికార్డింగ్ డాన్సులు నిర్వహిస్తే కేసు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరసింహారావు హెచ్చరించారు.

## పంచాయతీ కార్యదర్శిగా నర్రా జగదీష్



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 5)
ఎట్టకేలకు ప్రకాశం జిల్లా సింగరాయకొండ గ్రామ మేజర్ పంచాయతీ నూతన కార్యదర్శిగా నర్రా జగదీష్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్క రూపాయిని పంచాయతీ రికార్డు బుక్కులో నమోదు చేసి గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో ముందుకు సాగే విధంగా కృషి చేస్తానని నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నర్రా జగదీష్ వెలుగు దినపత్రిక ప్రతినిధితో తెలిపారు అందుకు గ్రామపంచాయతీ సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో సహకరించి అందరం కలిసికట్టుగా ఒకే తాటిమీద నడిచినట్లయితే గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తారని అందుకు అన్నీ ప్రభుత్వ శాఖల అధికారుల సహాయ, సహకారాలు ఎంతో అవసరమని ఆయన అన్నారు.

## నాటు సారా బట్టిల పై దాడులు చేసిన దోర్నాల ఎస్ఐ వి మహేష్



(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, అక్టోబర్ 5)
పెద్ద దోర్నాల మండల పరిధిలోని నల్లగుంట్ల అటవీ ప్రాంతంలో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పెద్ద దోర్నాల ఎస్ఐ మహేష్ తన సిబ్బందితో రాబడిన సమాచారంతో నల్లగుంట్ల అటవీ ప్రాంతంలో సుమారు 100 లీటర్ల నాటు సారాయి తయారు చేయడానికి ఉపయోగించే బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ నాటు సారా బట్టీలు నిర్వహించిన నాటు సారా విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో దోర్నాల ఎస్సై వి. మహేష్, రైటర్ మోహన్, గురు బాబు, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు

## కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ











**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 5)**

నెల్లూరు దైనందిత ఆహారపు అలవాట్లలో మత్స్య స వినియోగాన్ని గణనీయం ఆవశ్యకత ఎంతో ఉందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు వి ఆర్ సి గ్రౌండ్స్ లో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ, మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడో రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. తొలుత పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోలయ్య వెంటారాగా మత్స్య నారాయణస్వామి చిత్రపటానికి పూలమాలలతో గౌరవించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివిధ మత్స్యకార ఉత్పత్తుల స్టాల్స్‌ను పరిశీలించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అనేక వ్యాధులకు విరుగుడుగా ఆహారపు అలవాట్లలో చేపలు, రొయ్యలు తదితర సముద్ర తీర ప్రాంత ఉత్పత్తులను ఉపయోగించాలని వైద్యులు సైతం సలహాలిస్తున్నారన్నారు. ముఖ్యంగా అల్జీమర్స్, పార్కిన్ సన్స్ వంటి దీర్ఘకాల వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా చేపలు తినాలన్నారు. జ్ఞాపక శక్తి పెంపొందేందుకు ఆహారంలో చేపలు తప్పనిసరన్నారు. అందుకోసమే మత్స్య సంపద వినియోగాన్ని పెంచుటకు ఇటువంటి ఫుడ్ ఫెస్టివల్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని తీసుకువచ్చి, కోట్లాది రూపాయల నిధులను కేటాయించి మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో కూడా మత్స్యకారులను చేర్చడం జరిగిందన్నారు. అదేవిధంగా సముద్ర ప్రాంతంలో తమిళనాడుకు చెందిన కడలూరు మత్స్యకారులు మరబోట్లు వినియోగించి మత్స్య సంపదను దోచుకుంటూ, స్థానికంగా ఉన్నటువంటి మత్స్యకారులకు నష్టం చేకూరుస్తున్నారని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన దృష్టికి తెచ్చారని, ఈ విషయాన్ని కేంద్రంలోని సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో భారీ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను ఆకర్షించే విధంగా నూతన పాలసీ తయారీకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, శాసన మండలి మాజీ సభ్యులు వాకాటి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 5)

కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్ దగ్గర నివాసముంటున్న రోజువారి కూలి పని చేసుకునే నిరుపేద కుటుంబము అయిన గురప్ప (రిక్షా కార్మికుడు )పెద్ద కుమారుడు గత నెల క్రితం ప్రమాద వశాత్తు రెండు కాళ్లు విరగి కదలలేని పరిస్థితి.రెక్క ఆడితే గాని డొక్క అడని పరిస్థితి.వీరి కుటుంబ పరిస్థితి దృష్టిలో ఉంచుకొని కంభం అర్బన్ కాలనీకి చెందిన జెడి బాబు (టీడీపీ నాయకుడు )మరియు ట్రాన్స్ జెండర్ జి.రాణి నాయక్, కావ్య కలిసి గుర్రప్ప ఇంటికి వెళ్లి పరామర్శించి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## దసరా ఉత్సవాలకు కంది రవిశంకర్ కు ఆహ్వానం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)**

దసరా నవరాత్రుల్లో భాగంగా ఒంగోలులోని గంటాపాలెంకు చెందిన దసరా ఉత్సవ కమిటీ గంటపాలెం యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో రవిశంకర్ గ్రూప్ అధినేత, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్‌ని శనివారం రవిప్రియ షాపింగ్ మాల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. అనంతరం ఉత్సవ కమిటీ అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## దామచర్ల సత్య, నూకసానికి శుభాకాంక్షలు తెలిపిన మహిళా నేతలు





**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, అక్టోబర్ 5)**

విజయవాడలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా అధికారంగా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, తెలుగునాడు అంగన్వాడీ-డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి,కొండేపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మండపాటి ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో ప్రతిభ

### పలు విభాగాల్లో గోల్డ్ మెడల్











**(షణ్ముఖ వెలుగు, గుంటూరు, అక్టోబర్ 5)**

గుంటూరు నగరంలో శనివారం ఎన్టీఆర్ స్టేడియం నందు జరిగిన యుటిఎఫ్ రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో షాట్ పుట్ విభాగం (పురుషులు) 40 సంవత్సరాలలోపు అంశంలో గోల్డ్ మెడల్‌ను ప్రకాశం జిల్లాకు చెందిన ఎం.బ్రహ్మయ్య , జావలింగ్ త్రో 45 సంవత్సరాలలోపు విభాగంలో (పురుషుల్లో) ఎం.బ్రహ్మయ్య గోల్డ్ మెడల్ సాధించినారు. పురుషులు 45 సంవత్సరాల పైబడిన విభాగంలో 100 మీటర్స్ ప్రింట్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన కె.శివ కోటేశ్వరరావు, చెస్ విభాగంలో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన నల్లగట్ల ప్రసాద్‌లకు, ఆదివారం ప్రకాశం జిల్లాకు నాలుగు విభాగాల్లో నాలుగు గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్ముజూ శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఓ వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, జిల్లా క్రీడల కమిటీ కన్వీనర్ షేక్ అబ్దుల్ హై ,జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, కోశాధికారి ఎన్ చిన్న స్వామి, పి.బాల వెంకటేశ్వర్లు ,డి వెంకట్ రెడ్డి , ఆర్ నారాయణ తదితరులు అభినందించారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలతో ముందుకు సాగుదాం

### రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)**

ఒంగోలులోని రామ్ నగర్ కాపు సంఘం కార్యాలయంలో కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్‌కి ఆత్మీయ సత్కారం జరిగింది. రవిశంకర్ మాట్లాడుతూ అందరం కలసి కట్టుగా పని చేద్దాం అని, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలతో ముందుకు సాగుదాం అని ,పార్టీ కోసం కష్ట పడదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు,16వ డివిజన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు అల్లూరి శ్రీహరి, కర్రీ శ్రీకాంత్,20వ డివిజన్ అధ్యక్షురాలు శీలం నాగేంద్ర కుమారి,19వ డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు,9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, నాయకులు కాసాని వాసు, తిరుమలశెట్టి వెంకట్రావు,ఆంజనేయులు వల్లంశెట్టి,పాలెం సురేష్, శ్రీహరి, సురే ఏడుకొండలు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసానికి శుభాకాంక్షలు

### రాష్ట్ర జేఏసీ చైర్మన్ మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 5)**

ఏపీ రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ రాజకీయ పార్టీలలో వివిధ హోదాలలో పదవులు పొంది నేడు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయటం చాలా సంతోషకరమని శ్రీనివాసులు అన్నారు. బాలాజీకి చైర్మన్ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి జిల్లా ప్రజా ప్రతినిధులకు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. బిసి కులాల జనాభా దామాషా ప్రకారం పార్టీలో మొదట నుండి ఉన్న వ్యక్తులు కూడా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## సిపిఎం కార్మిక శాఖా కార్యదర్శిగా ఎస్‌డి గౌస్ భాషా ఎన్నిక



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 5)**

మండల కేంద్రమైన ఉలవపాడు సిపిఎం కార్మిక శాఖా కార్యదర్శిగా ఎస్. డి గౌస్ బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జివిబి కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం సిపిఎం కార్మిక శాఖా మహాసభ ఇందిరావతి అధ్యక్షతన జరిగింది. మహాసభకు పరిశీలకులుగా మండల పార్టీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకోసం ఈ నెల 15 తర్వాత ప్రచారోధ్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఉలవపాడులో అర్హత అంగన్వాడి ఆటో పంచాయతీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి శ్రామిక నగర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, వీటిని అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. కార్మికులు ప్రజలపై పడుతున్న భారాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ శాఖా మహాసభలో సిపిఎం నాయకులు ఎస్.డి. జహీర్, ఎస్.కె సుల్తాన్, కొమరగిరి శేషమ్మ తోపాటు ఆటో అంగన్‌వాడీ కార్మికులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com